వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం

- ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజలు
- కుంకుమ పూజల్లో పాల్గొన్న భక్తులు



ఉంగుటూరు: ముత్యాలమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే వాసుబాబుకు అమ్మవారి పటాన్ని అందజేస్తున్న చైర్మన్ మాకా బాలాజీ తదితరులు

ఉంగుటూరు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఉంగుటూరు భీమేశ్వరస్వామి ఆలయంలో, ఉప్పాకపాడు ముత్యాలమ్మతల్లి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ అందరికీ అమ్మవారు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరికీ కలగాలని కోరుతున్నట్లు తెలిపారు. ఉంగుటూరు భీమేశ్వరస్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పత్తిపాటి దుర్గం, ఆలయ ఈవో కలగర శ్రీనివాసులు ఎమ్మెల్యే వాసుబాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేతోపాటు ఇతర ప్రజాప్రతినిధులను శాలువా కప్పి సత్కరించారు. ముత్యాలమ్మ ఆలయం వద్ద ట్రస్టు బోర్డు చైర్మన్ మాకా బాలాజీ వాసుబాబును సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు పాపారావుబాబ్జి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ తదితరలు ఉన్నారు.

బాలా త్రిపుర సుందరీ అలంకరణలో అమ్మవారు

భీమడోలు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండలంలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ల, ఎంఎంపురం, నరేడ్లగూడెంలోని ఆలయాల్లో అమ్మవార్లకు తొలి రోజు విశేష పూజలు నిర్వహించారు. గుండుగొలనులోని భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు బాలాత్రిపుర సుందరి అలంకరణలో దర్శనిచ్చారు. భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పూళ్ల, ఎంఎంపురం గ్రామాల ఇలువేల్పు భవానమ్మ బాలా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు.

గ్రామాల్లో ఉత్సవాల సందడి

నిడమర్రు: గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గా దేవిని ఆదివారం బాలా త్రిపుర సుందరిగా అలంకరించారు. బువ్వనపల్లి గ్రామ దేవత వడలమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గామాతను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంకు పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ సంకు సత్యకుమార్, సభ్యులు తోపు సూర్య చంద్రరావు, పులమంతుల సత్యనారాయణ, పంజా రాంబాబు, అలుమోలు ప్రసాద్, కోడూరి మణి, కాన్వెంట్ శ్రీను, అజయ్, గంగారాం, పరమేష్, సుధాకర్ పాల్గొన్నారు. మందలపర్రు ఉమా నీలకంఠేశ్వరస్వామి పంచాయితన క్షేత్రంలో అమ్మవారు స్వర్ణ కవచ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

వైభవంగా దసరా ఉత్సవాలు

గణపవరం: గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉత్సవ పందిర్లలో ప్రతిష్ఠించిన కనకదుర్గమ్మవారిని ఆదివారం భక్తులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. గణపవరం కంచి కామాక్షి కనకదుర్గవారి ఆలయం వద్ద దసరా ఉత్సవాల ప్రారంభం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఆలయం చుట్టుపక్కల ప్రాంతాలను విద్యుత్ దీపాలతో దేవతామూర్తుల చిత్రపటాలతో అలంకరించారు. చినరామచంద్రపురం కనకదుర్గ ఆలయంవద్ద, సరిపల్లె దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద, పిప్పర కనకదుర్గ ఆలయం వద్ద దసరా ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గణపవరం బస్టాండు వద్ద సలాదివారి వీధిలో కనకదుర్గమ్మను ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. క్రొవ్విడిలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి శ్రీనివాస్ దంపతులు దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. గణపవరం కన్యకాపరమేశ్వరి వర్తక సంఘ భవనంలో వాసవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.



భీమడోలు: గుండుగొలనులో బాలా త్రిపుర సుందరిగా భ్రమరాంబికా దేవి



నిడమర్రు: మందలపర్రు క్షేత్రంలో స్వర్ణ కవచ దుర్గాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలి

పెదవేగి : రాట్నాలమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై మెండుగా ఉండాలని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. ఆదివారం పెదవేగి మండలం రాట్నాలకుంటలో వెలసిన రాట్నాలమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ చైర్మన్ కొఠారు రామచంద్ర రావు, రాణి దంపతులతో కలశస్థాపన పూజలు, అనంతరం కుంకుమ పూజలు నిర్వహించారు. దేవీ శరన్న నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా రాట్నాలకుంటలో అమ్మవారికి అబ్బయ్య చౌదరి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, ఎంపీపీ తాతా రమ్య, రాట్నాలకుంట ఎంపీటీసీ సభ్యులు దేవళ్ళ రాధిక, రాట్నాలకుంట సర్పంచ్ జెట్టి వెంకటేశ్వరమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ షిరిడి సాయి మందిరంలోని సాయినాథుడిని సందర్శించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చల్లగోళ్ల వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సర్వేశ్వరరావు, రాయన్నపాలెం ఎంపీటీసీ మట్టా రాగిణి, రాట్నాలకుంట సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, నాయకులు కేశన సతీష్, లేగల శివ, గ్రామస్తులు పాల్గొన్నారు



రాట్నాలమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి

గోపన్నపాలెంలో..

దెందులూరు: గోపన్నపాలెంలోని కనకదుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం దసరా ఉత్సవాలను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రారంభించారు. తొలుత అమ్మవారిని దర్శించుకుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కొండేటి హనుమంత్, తోట రామకృష్ణ, ఏనుగు అచ్చారావు, జేజీ, ఏనుగు చినవెంకన్న పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొండేటి బాబు, ఎంపీటీసీ ఏనుగు అంజలి ప్రసాద్, గ్రంధి ప్రభాకర్ సత్కరించి అమ్మవారి ప్రతిమను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, ఎంపీడీఓ ఏపీబీపీపీ లక్ష్మి, ఉపసర్పంచ్ తోట పద్మారావు హేమసాగర్, మోదుగు రామలింగేశ్వరరావు ఉన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన రామశింగవరం నాయకులను ఆహ్వానిస్తున్న కొఠారు రామచంద్రరావు

పెదవేగి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలనకు ఆకర్షితులైన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారని సీనియర్ నేత కొఠారు రామచంద్రరావు అన్నారు. ఆదివారం ఆయన సమక్షంలో టీడీపీ నుంచి భారీస్థాయిలో నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. సీఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధికి, దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పెదవేగి మండలం రామసింగవరానికి చెందిన టీడీపీ నాయకులు పొన్నూరు రమేష్, మల్లెల లక్షణ, కాట్రు రత్తాలు, కాట్రు ధర్మరాజులు, మల్లెల గంగన్న, మల్లెల భీమయ్య, కాట్రు గంగాధరవ్, కంతేటి శీను, గున్నం రాంబాబు, తాడిగడప బాలస్వామికి, కొండలరావుపాలెం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి కొఠారు రామచంద్రరావు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు సీతాల దాసు, చింతపల్లి నాగరాజు, గోపిశెట్టి శీను, అద్దేపల్లి రాంబాబు, గోపిశెట్టి రాజు, పాల గంగరాజు, దొంగల కృష్ణ, ఎలమర్తి జయరాజు, పల్లి దుర్గాప్రసాద్, పొన్నూరు ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు తీర్చేందుకే సచివాలయాల ఏర్పాటు



రావులపర్రులో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



ఉప్పాకపాడు రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాసుబాబు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- నాలుగు గ్రామాల్లో సచివాలయాల ప్రారంభోత్సవం

ఉంగుటూరు: సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వ పాలన చేరువైందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు, బొమ్మిడి, కాగుపాడు, రావులపర్రులో ఒక్కో భవనం రూ.43.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను ఎమ్మెల్యే వాసుబాబు ఆదివారం ప్రారంభించారు. ఉప్పాకపాడులో రూ.23 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్‌బీకే భవనాన్ని, రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన జలజీవన్ మిషన్ మంచినీటి పైప్‌లైన్‌ను వాసుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగనన్న సాకారం చేశారని అన్నారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చారని వాసుబాబు వివరించారు. సచివాలయ విభాగంలోని పలు విభాగాలను జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ మరడ మంగరావు ప్రారంభించారు. మరికొన్ని విభాగాలను సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక గ్రామస్థాయి పార్టీ నాయకులు ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, సచివాలయ కన్వీనర్ పి.బాలకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు బండారు నాగరాజు, నాయకుడు బళ్ల త్రిమూర్తులు పాల్గొన్నారు. ఉప్పాకపాడులో సర్పంచి నేదూరి అబ్బులు, ఉప సర్పంచి వల్లీ, ఎంపీటీసీ మంగరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. కాగుపాడులో నాయకురాలు వంకిన భారతి, సర్పంచి వంకిన సుధీష్ణ చిట్టిబాబు, బొమ్మిడిలో సర్పంచి మద్దాల రాధారాణి (పెద్దింట్లు)త్రిమూర్తులు, ఎంపీటీసీ విద్యాభారతి, సొసైటీ అధ్యక్షుడు మేడవరపు మోహన్, నాయకుడు బాదరాల సుబ్రహమణ్యం, రావులపర్రులో సర్పంచి పైడి వెంకటరమణ, రంగరావు, నాయకుడు గాది వెంకటరమణ, మాజీ సర్పంచి ఎడ్లపల్లి చంటి పాల్గొన్నారు. అధికార్లు ఈవోపీఆర్డీ షంషుద్దీన్, తహసీల్దారు వెంకటరమణ, ఆయా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రాట్నాలమ్మకు ప్రత్యేక పూజలు

పెదవేగి : రాట్నాలకుంటలో వేంచేసిన మహిమ గల తల్లి రాట్నాలమ్మ ఆలయానికి ఆదివారం జిల్లా నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొన్నారు. ఈ వారం అమ్మవారికి పూజా టికెట్ల ద్వారా రూ.19,970, విరాళాలు రూ.8,286, లడ్డూ ప్రసాదం విక్రయంతో రూ.18,485, ఫొటోల విక్రయం ద్వారా రూ.1,995, మొత్తం రూ.48,686 ఆదాయం లభించిందని దేవస్థాన చైర్మన్ చల్లగొళ్ళ వెంకటేశ్వరరావు చెప్పారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి ఎన్ సతీష్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

- పేదలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



కొమిరేపల్లిలో కేక్ కట్ చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నాని, ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్

దెందులూరు: ప్రతి గడపకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఈ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీచైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. ఆదివారం కొమిరేపల్లిలో రూ. 80లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి శంకుస్థాపన చేశారు. దెందులూరు నియోజకవర్గంలో గడపగడపకు 200 రోజులు పూర్తయిన సందర్భంగా వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, జెడ్పీటీసీ నిట్టాలీలా నవకాంతం, ఎంపీపీలు బొమ్మనబోయిన సుమలత, బత్తుల రత్నకుమారి, ఎంపీటీసీ పులవర్తి వరమణి, పార్టీ జిల్లా కార్యదర్శి సంతోష్, సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు, పార్టీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి) ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును పరిశీలించేందుకు, ప్రజల సమస్యలు ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారని అన్నారు.

నెరవేరిన కొమిరేపల్లి వాసుల కల

ఎనిమిది దశాబ్దాలుగా జాతీయ రహదారి నుంచి కొమిరేపల్లికి రోడ్డు లేక ప్రయాణానికి వందలాది మంది ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. గతంలో పల్లె నిద్ర చేసినప్పుడు తన తండ్రి కొఠారు రామచంద్రరావు కొమిరేపల్లి గ్రామానికి రోడ్డు నిర్మిస్తామని ఇచ్చిన హామీ ముఖ్యమంత్రి జగన్ సహకారంతో సాకారమైందన్నారు.

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ పులవర్తి వరమణి, జిల్లా కార్యదర్శి పులవర్తి సంతోష్, సర్పంచ్ పరసా లక్ష్మీ సుజాత కనకరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని పాల్గొన్నారు. ఇంటింటా సమస్యలు అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. నాలుగన్నరేళ్లల్లో చేసిన అభివృద్ధిని, పథకాల ద్వారా కుటుంబాలు పొందిన లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆళ్ల సతీష్ చౌదరి, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు తేరా ఆనంద్, ముంగర సంజీవ్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వలంటీర్లు, గృహసారథులు ఉన్నారు.

క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



పెదవేగి గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు

ఏలూరు (టూటౌన్): పెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 1988లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఏలూరులోని అంబికా ఫ్లావర్స్ ఫంక్షన్ హాలు నందు ఆత్మీయ కలయిక నిర్వహించారు. తాము పాఠశాలలో చదివి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆనాటి గురువులను సత్కరించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ప్రిన్సిపాల్ ఎంవీఎస్ఎస్‌కే సూర్యారావు, ఉపాధ్యాయులు ఆదినారాయణ, సత్యమూర్తి, పి.శ్రీనివాసరావును సన్మానించారు. పూర్వ విద్యార్థులతో పాటు వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వసంతాటి శ్రీనివాస్, గెడ్డం కృష్ణ, గంగాధరరావు, ఛార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యం



సరిపల్లెలో చేతుల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న దుర్గాభవాని తదితరులు

గణపవరం: చేతుల పరిశుభ్రతతోనే మనకు ఆరోగ్యం కలుగుతుందని, అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చునని గణపవరం మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు చనుమూరి దుర్గాభవాని అన్నారు. ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవం సందర్భంగా ఆదివారం గణపవరం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో చేతుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరిపల్లె పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, చేతుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గణపవరం, పిప్పర పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిర్మయి, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. ఎంపీడీవో జ్యోతిర్మయి మాట్లాడుతూ కరోనా లాంటి ప్రాణాంతక వైరస్‌లు చేతుల ద్వారానే వ్యాప్తి చెందుతాయన్నారు. చేతుల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చేతుల పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు.

భారతరత్న అబ్దుల్ కలాంకు ఘన నివాళి



భీమడోలులో అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు

భీమడోలు: ప్రపంచ దేశాల్లో భారత్‌ను అగ్రగామిగా నిలిపిన మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న, మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమని భీమడోలు సర్కిల్ ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పిల్లి బ్రహ్మారావు అన్నారు. భీమడోలు సర్కిల్ ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమడోలులోని బైపాస్ రోడ్డులోని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, డాగూరే విగ్రహాల వేదిక వద్ద ఆదివారం 93వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కలామ్‌కు ఇష్టమైన చిన్నారుల చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా విద్యావ్యాప్తికి విశేష కృషి చేస్తున్న రిటైర్డ్ ఎంఈవో పీఎల్ సీతారామ్, సామాజిక కార్యకర్త మండే సుధాకర్‌ను వారు ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ద్రాక్షారపు విశ్వనాథం, పెద్దలు పీవీఆర్ మూర్తి, శ్రీను, రాంబాబు, కృష్ణ, సాయి, నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

రోగులకు పరామర్శ

దెందులూరు: దెందులూరు కమ్యూనిటీ హెల్త్ సెంటరులో ఆదివారం రోగులను సీహెచ్‌సీ అభివృద్ధి సలహా మండలి సభ్యులు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కట్టా ఏసుబాబు పరామర్శించారు. వైద్యసిబ్బంది నుంచి అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి రూ.2.50 కోట్లతో ఆధునీకరణ, వైద్యుల పెంపు అనంతరం రోజుకు ఓపీ 200 పైగా పెరిగిందని అన్నారు.

జగనన్న కాలనీకి విద్యుత్ వెలుగులు

ఏలూరు (టూటౌన్): జగనన్న హౌసింగ్ కాలనీకి విద్యుత్ వెలుగులు వచ్చినట్లు ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ సాల్మన్ రాజు తెలిపారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు టి.నర్సాపురం మండలం మధ్యాహ్నపువారి గూడెం (బొర్రంపాలెం) జగనన్న హౌసింగ్ లేఅవుట్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి ఆదివారం విద్యుత్ సరఫరా చేసినట్లు ఆయన చెప్పారు.

గ్రంథాలయాల్లో సామూహిక పుస్తక పఠనం

పెదపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో దసరా సెలవులు పురస్కరించుకుని చిన్నారులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పిస్తున్నట్లు గ్రంథపాలకుడు డీ జాన్‌బాబు తెలిపారు. ఆదివారం గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులతో కథలు వినిపించడం, చదివించడం, చెప్పడం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయుడు వేల్పూరి ప్రభాకరరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదువుకుని విజ్ఞానాన్ని సంపాదించాలని కోరారు.

చిన్నారుల్లో చదువు జిజ్ఞాసను పెంపొందించాలి

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చదవడం మా కిష్టం ద్వారా చిన్నారుల్లో విజ్ఞాన జిజ్ఞాస వృద్ధి చెందుతుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రామాల్లో దసరా సెలవుల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టిన చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం ఆరంభించారు. తొలుత అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రపంచ చేతుల శుభ్రతా దినోత్సవంపై చిన్నారులకు అవగాహన కల్పించారు. భీమడోలు గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాలబాలికలు పాల్గొని తమకు నచ్చిన పుస్తకాలను ఎంపిక చేసుకుని సామూహిక పుస్తక పఠనం చేసారు. ఈ శిక్షణ తరగతులను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథపాలకుడు డీఎస్‌టీ అమర్‌నాథ్, జి.నాగమణి, సిబ్బంది, బాలబాలికలు పాల్గొన్నారు.

నేడు ఉంగుటూరులో 'గడపగడపకు'

ఉంగుటూరు : ఉంగుటూరులో నేడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ మరడ మంగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొంటారని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు, అధికార్లు పాల్గొని విజయవంతం చేయాలని మంగరావు కోరారు.